

# మనం

## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం | 22 | అక్టోబర్ | 2023 | పేజీలు : 8




# నేడే సద్దుల బతుకమ్మ

## పూల వనంలా మారిన రోడ్లు



సిద్దిపేట రూరల్, అక్టోబర్ 21, మనం న్యూస్: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ బతుకమ్మ పండుగ. పూవులను పూజించే అతి గొప్ప పండుగ బతుకమ్మ పండుగ. బతుకమ్మ పండుగ ప్రతి రోజు ప్రత్యేకమే. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మగా, అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానబియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ ఇలా ఒక్కో పేరుతో బతుకమ్మను కొలుస్తారు. తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మగా అత్యంత వైభవంగా పండుగను జరుపుకుంటారు. సద్దుల బతుకమ్మనాడు బతుకమ్మలను పెద్దగా పేరుస్తారు. తెచ్చిన పూవులను తాంబూలంలో వలయాకారంగా రంగులు మార్చుకుంటూ పేరుస్తారు. బతుకమ్మలోని ఒక్కో పువ్వు ఒక్కో ఔషధ గని. మొదట గుమ్మడి ఆకుతో మొదలు పెట్టి తంగేడు, గునుగు, పట్టుకుచ్చులు, పట్నం బంతి, బంతి, తామరపువ్వు ఇలా రకరకాల పూవులతో అందంగా బతుకమ్మను పేర్చి ఆడపడుచులందరూ బతుకమ్మ పాటలతో బతుకమ్మ చుట్టూ ఆడి చెరువులలో బతుకమ్మ నిమజ్జనం చేస్తారు. బతుకమ్మకు నైవేద్యంగా సత్తుపిండిని తీసుకువెళ్తారు. జిల్లా కేంద్రంలో బతుకమ్మ పండుగ సందర్భంగా రోడ్లన్నీ పూలవనంలా మారాయి. జనంతోరోడ్లన్నీ కిటకిటలాడి ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించింది.

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో...**

సిద్దిపేట కమీషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులు సిబ్బంది కుటుంబ సభ్యులతో బతుకమ్మ సంబరాలలో మిగతా 2లో..

# ఎన్నికలు సజావుగా జరగాలి

## ప్రతి తనిఖీని వీడియో రికార్డ్ చేయాలి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

సిద్దిపేట, అక్టోబర్ 21, మనం న్యూస్ ప్రతినిధి: అసెంబ్లీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ రూపొందించుకొని అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర డిజిపి అంజన్‌కుమార్, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జరగబోయే అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లపై వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్‌రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలన్నారు. ఎన్నికల సమయంలో నిర్వహించే తనిఖీల్లో నగదు, బంగారం సీజ్ చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై క్షేత్ర స్థాయి అధికారులకు సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, వీడియో సర్వైలెన్స్ బృందాలు తప్పనిసరిగా వీడియో కెమెరా సౌకర్యం ఉండాలని, ప్రతి తనిఖీ వీడియో కెమెరాలో రికార్డ్ చేయాలన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వల్నరేబుల్ పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో




ఎన్నికల నిర్వహణపై వస్తున్న వదంతులు, అపోహలు నివృత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్రానికి చేరుకున్న కేంద్ర బలగాలను విస్తృతంగా ఉపయోగించుకోవాలని, ప్రజలకు ధైర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్, సిపి శ్వేత, డిఆర్‌ఓ నాగరాజమ్మ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ అభివృద్ధి బిఆర్‌ఎస్‌తోనే సాధ్యం

దుబ్బాక, అక్టోబర్ 21, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం రోజున రేకులకుంట మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాజక్కపేట, చెల్లాపూర్, వడ్డెర కాలనీ, బల్వంతాపూర్, హసన్‌మీరాపూర్, అప్పనపల్లి, దుంపలపల్లిలో ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దాడని గుర్తుంచుకోవాలన్నారు. ఒక్కసారి దుబ్బాక అభ్యర్థిగా నన్ను గెలిపించినట్లయితే దుబ్బాక నియోజకవర్గ రూపురేఖలు మార్చేస్తానని అన్నారు. మొన్న జరిగిన మధ్యంతర ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఎన్నో ఉచిత హామీలు ఇచ్చాడని, ఇప్పటి వరకు రాజక్కపేట గ్రామంలో ఒక్క కల్వర్టును కూడా నిర్మించలేకపోవడం సిగ్గుచేటన్నారు. అంతేకాకుండా గజ్వేల్, సిద్దిపేట తరహాలో దుబ్బాకను అభివృద్ధి చేసేందుకు ముందుంటానని మీకు మాట ఇస్తున్నానని, ఆ మాట నిలబెట్టుకోవాలంటే నన్ను గెలిపిస్తానని మీరు మాట ఇవ్వాలన్నారు. మాయమాటలు నమ్మవద్దని, నమ్మితే మోసపోయి గోస పడుతారన్నారు. మీ విలువైన ఓటును వజ్రాయుధంగా ఉపయోగించుకోవాలని, మరొకసారి వేరే పార్టీకి ఓటేస్తే అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ కాబట్టి అభివృద్ధి జరగదని, అధికారంలో ఉండే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించినట్లయితే అభివృద్ధి జరుగుతుందన్నారు. నాకు మాటలు చెప్పడం తప్ప మోసం చేయడం రాదని, నేను చెప్పిన మిగతా 2లో..

**మాయమాటలతో గద్దెనెక్కిన రఘునందన్ చేసిందేమీ లేదు**

**నాకు మాటలు చెప్పి మోసం చేయడం రాదు... నిలబెట్టడమే వచ్చు**

**దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి**

# నేడే సద్దుల బతుకమ్మ



## తెలంగాణ అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం



మొదటి పేజీ తరువాయి..
మాటను మడమ తిప్పకుండా చేసి చూపిస్తానన్నారు. నన్ను గెలిపించినట్లయితే రేకులకుంట మల్లికార్జున స్వామి ఆలయాన్ని రూ. 2 కోట్ల నిధులతో కొమురవెల్లి మల్లన్న స్వామి ఆలయం మాదిరిగా రూపురేఖలు దిద్దుతానని హామీ ఇచ్చారు. గతంలో టిడిపి హయాంలో రూ. 70లు ఉన్న పింఛన్ కాంగ్రెస్ ఏర్పడ్డాక రూ.200లు అయిందని, కానీ నేడు సీఎం కేసీఆర్ రూ. 2016లు అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించినట్లయితే రూ. 3016 ఆసరా పింఛన్, వికలాంగులకు రూ. 5016 రైతుబంధు పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.16 వేల చొప్పున అందించేందుకు కేసీఆర్ మేనిఫెస్టో రూపొందించారన్నారు. రాజక్కపేట పరిసర ప్రాంతాల్లో 200 పై చిలుకు ఎకరాలకు కాళేశ్వరం ద్వారా నీటిని అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అన్నారు. ఆయా పార్టీల నాయకులు ఎన్నికలు వచ్చినప్పుడు గంగిరెద్దుల్లా వచ్చి ప్రజలను మభ్య పెట్టడానికి తప్పుడు మాటలు చెప్తారని, వారిని ఎవరు నమ్మకూడదన్నారు. చెల్లాపూర్‌లో ప్రచారం చేస్తుండగా చెల్లాపూర్‌ను ఏం అభివృద్ధి చేశావంటూ గ్రామస్తులు పలువురు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కడతల రవిందర్‌రెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆయా మండలాల అద్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ అమరుల త్యాగాలు చిరస్మరణీయం

### పాపన్నపేట ఎస్ఐ మహిపాల్‌రెడ్డి



పాపన్నపేట, అక్టో బర్ 21, మనం న్యూస్ః విధి నిర్వ హణలో అసువులు బాసిన పోలీస్ అ మరులను స్మరించు కోవడం మనందరి బాధ్యత అని, వారు చేసిన త్యాగా లు, సేవలు చిరస్మరణీయమని పాపన్నపేట ఎస్ఐ మహిపాల్ అన్నా రు. శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 1999 సెప్టెంబర్ 13న పాపన్నపేట పోలీస్ స్టేషన్ బాంబు దాడిలో అమరులైన అబిద్ హుస్సేన్, డి. రామ్‌చందర్, రఘునందన్, నరిసలు, ప్రసాద్‌లను, వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గాలయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




మొదటి పేజీ తరువాయి..
పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. ప్రతిరోజు ఉద్యోగ బాధ్యతలతో గంభీరంగా ఉండే మహిళా ఉద్యోగుల మొహాలలో ఈ రోజు సంతోషం కనబడుతుందని సిపి శ్వేత అన్నారు. బతుకును కొలిచే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నాం బతుకమ్మ అన్నారు. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారన్నారు. పోలీస్ ఫ్యామిలీ మెంబర్‌లందరూ కలిసి కమీషనర్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్నందుకు ఆనందం వ్యక్తం చేసి అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్, పోలీస్ సిబ్బంది బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకున్నారు.

**–బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి**

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రజలందరూ సతోషంగా జరుపుకోవాలని





మంత్రి హరీష్‌రావు అన్నారు. దేశంలోనే పూవులను పూజించి ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం ఆడపడుచులందరికీ బతుకమ్మ చీరలు కానుకగా అందిస్తున్నామన్నారు. గతంలో పండుగ వచ్చిందంటే చెరువుల్లో, వాగుల్లో నీళ్ల లేకపోతే ట్యాంకర్లు పెట్టి నీళ్ల నింపి బతుకమ్మలు వేసే పరిస్థితిల నుండి నేడు కాళేశ్వరం నుండి వచ్చే గోదావరి జలాలతో చెరువులన్నీ జలకళ సంతరించుకున్నాయన్నారు. ప్రతి చెరువు వద్ద ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా మెట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాలతో సద్దుల బతుకమ్మను జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

# పేదల ఆపదలో అండగా ఉంటా

### ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్

దౌల్తాబాద్, అక్టోబర్ 21, మనం న్యూస్ః నిరుపేద ప్రజలు ఆపదలో ఉంటే సాటి మనిషిగా మానవత్వంతో తోడుగా నిలిచి వారికి సహాయం చేసి మనోధైర్యాన్ని ఇవ్వడం జరుగుతుందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్ అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండలం అహ్మద్‌నగర్‌లో ఉమర్ ఘోర కుటుంబాన్ని పరామర్శించి నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం ఒదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహ్మద్‌నగర్‌లో నిరుపేద కుటుంబానికి చెందిన ఉమర్ ఘోర అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబానికి తోటి వారిగా సహాయం చేయడం బాధ్యతగా భావించి సహాయం చేయడం జరిగిందన్నారు. సాటి మనిషికి సహాయం చేయాలనే ఇంగిత జ్ఞానం లేనివాళ్లు కూడా ఎన్నో విమర్శలు చేస్తుంటారని, విమర్శలు మానుకొని ఆపదలో ఉన్న సాటి మనిషికి సహాయం చేయడం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు పఠాన్ ముస్తాన్, షేక్ అలీ, సాదక్, సాధు, సల్మాన్, అమీన్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



# నామినేటెడ్ పదవిలో ఉండి బెదిరింపులకు పాల్పడడం సరికాదు

-బిఆర్ఎస్‌కు ప్రజా సంక్షేమం కంటే పదవులే ముఖ్యం

-గతంలోనే అక్బర్‌పేట భూంపల్లి మండలం ఎందుకు చేయలేదో ప్రజలకు చెప్పాలి

-బీజేపితోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యం

-దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు







మిరుదొడ్డి, అక్టోబర్ 21, మనం న్యూస్‌: రాజ్యాంగబద్ధమైన నామినేటెడ్ పదవిలో ఉన్న భూంపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య బెదిరింపు రాజకీయాలు చేయడం ఎంత వరకు సమంజసమని దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్‌రావు ప్రశ్నించారు. శనివారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లి, బేగంపేట, గుర్రాలపల్లి గ్రామాలలో బీజేపి నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు గ్రామాల్లో డప్పు చప్పుళ్లతో, మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేండ్లుగా రెండుసార్లు ఎంపిగా గెలిచినప్పటికీ అక్బర్‌పేట భూంపల్లి ప్రాంతాన్ని విస్మరించారని ఎద్దేవా చేశారు. అక్బర్‌పేట భూంపల్లి మండలాన్ని మేమే తెచ్చామని చెప్పేవాళ్లు తొమ్మిదేళ్లలో ఎందుకు నూతన మండలాన్ని ఏర్పాటు చేయలేకపోయారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రాంతంలో దళితులకు ఎంత మందికి దళితబంధు ఇచ్చారో స్థానిక బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఒక ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌గా ఉంటూ ఫలానా పార్టీకి ఓటేయాలని చెప్పడం సరికాదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో బిఆర్ఎస్ నాయకులకే న్యాయం జరిగింది తప్ప పేద ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. పదేళ్లుగా పాలిస్తున్న పాలకులకు నారాయణరావుపేట, మాసాయిపేట నూతన మండలాలు ఏర్పాటైనప్పుడు అక్బర్‌పేట భూంపల్లి మండలాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదో ఒక్కసారి ఇక్కడి ప్రజలు ఆలోచించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొలువులు ఇవ్వడం చేతకాక వైన్‌షాప్ టెండర్లను షెడ్యూల్‌కంటే ముందే ఆహ్వానించడం చూస్తుంటే ప్రజా సంక్షేమానికంటే పదవులపై వారు చూపిస్తున్న శ్రద్ధ ఏపాటిదో అర్థమవుతుందన్నారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య చరవాణి ద్వారా కారు గుర్తుకు ఓటువేయాలంటూ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. బీజేపి పార్టీకి ఓటేసి తనను గెలిపించినట్లయితే అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రాన్ని మరింత అభివృద్ధిపథంలో ముందుంచుతానన్నారు. అనంతరం మిరుదొడ్డి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సుతారి పర్శరాములు, ఉసికె మహేష్, రుద్రారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు అజయ్, బిక్షపతి, ఆంజనేయులు గౌడ్ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరిగె కృష్ణ, ఎలుముల దేవరాజు, బీజేపి జిల్లా నాయకులు అంబటి బాలేష్‌గౌడ్, సుభాష్‌రెడ్డి, బిక్షపతి, జిగిరి అమర్‌తోపాటు అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల బీజేపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయం

-ప్రధాని మోడీ వస్తున్నాడంటే కేసీఆర్‌కు భయం పుట్టుకొస్తుంది

-బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒక్కటే

-బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి



సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 21, మనం న్యూస్‌: రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. నారాయణరావుపేట మండలంలోని బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాటిండ్ల గ్రామంలో శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాటిండ్ల గ్రామానికి చెందిన 50 మంది యువకులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఈసారి సిద్దిపేటతోపాటు రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో బీజేపి సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. అమృత్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే సిద్దిపేటలో అభివృద్ధి జరిగిందన్నారు. తెలంగాణకు సహకరించడం లేదని కేంద్ర ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు అర్థరహితమన్నారు. సిద్దిపేటకు రైలు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ప్రధాన మంత్రి మోదీ తెలంగాణకు వస్తుండంటే చాలు సీఎం కేసీఆర్‌కు భయం పట్టుకుంటుందని, ప్రధాని వచ్చిన ప్రతిసారి ముఖం చాటేస్తారంటూ కేసీఆర్‌ను విమర్శించారు. కాంగ్రెస్ గ్యారంటీ లేని పార్టీ అంటూ ఎద్దేవా చేశారు. మంత్రి కేటీఆర్‌కు ప్రధాన మంత్రిని విమర్శించే స్థాయి లేదన్నారు. కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, బిఆర్ఎస్ మంత్రి కేటీఆర్ ఇద్దరూ ఒకే రకమైన విమర్శలు చేస్తున్నారని, వారిద్దరూ ఒకటే అన్నారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపి కంకణం కట్టుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి తెలంగాణలో బీజేపిని గెలిపిస్తుందని శ్రీకాంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుగ్గ రాజేశం, జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్ బాపురెడ్డి, దేవరాజు, గ్రామస్తులు బాబు, కొంగరి రాజనర్సు, మల్కి ధర్మపురి, మళ్ళి స్వామి, నీరటి నగేష్, రుద్రారపు స్వామి, బోయిని రాజు తదితరులు పాల్గొన్నారు.







# అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే

వైదిక నిర్వాహకులు వితల రాజపున్నయ్య శర్మ



మిరుదొడ్డి, అక్టోబర్ 21, మనం న్యూస్‌: అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని వైదిక నిర్వాహకులు వితల రాజపున్నయ్యశర్మ అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల పరిధిలోని ఆరెపల్లి గ్రామంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సామూహిక సుహాసిని పూజతోపాటు కన్యాకుమారి పూజ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజలు సుభిక్షంగా, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ప్రజలంతా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. గత వారం రోజులుగా అమ్మవారి వద్ద ఉదయం, సాయంకాల వేళల్లో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు చంద్రశేఖరశర్మ, ఆరెపల్లి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధిలో ముందుంచుతా

**-కాంగ్రెస్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి**

**-కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి**

మిరుదొడ్డి, అక్టోబర్ 21, మనం న్యూస్‌: తనను ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటేసి తనను గెలిపించినట్లయితే దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరుస్తానని దుబ్బాక కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మిరుదొడ్డి, అక్బర్‌పేట మండలాల కాంగ్రెస్ నాయకులతో కలిసి మిరుదొడ్డి మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత ముత్యంరెడ్డి ఆశయ సాధన కోసం ప్రజలు చేతి గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడే దుబ్బాక నియోజకవర్గం ముత్యంరెడ్డి





నేతృత్వంలో ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. బీజేపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనని ఆ రెండు పార్టీల నాయకులు ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపి పెట్రోల్, గ్యాస్ ధరలతోపాటు నిత్యావసర ధరలు పెంచి పేద ప్రజలపై భారం మోపిందని మండిపడ్డారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా తూతూ మంత్రంగా అమలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందన్నారు. జరగనున్న ఎన్నికల్లో బిజేపి, బిఆర్ఎస్ పార్టీలకు డిపాజిట్‌లు గల్లంతు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం, బాల్‌నర్సు గౌడ్, వెంకట్‌స్వామి గౌడ్, కిష్టా గౌడ్, మహేష్, సుదర్శన్‌తోపాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్‌స్వామి గౌడ్**



మిరుదొడ్డి, అక్టోబర్ 21, మనం న్యూస్‌: తప్పుడు ప్రచారాలు చేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావుతోపాటు వి6 ఛానల్ యజమాన్యంపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ స్వామి గౌడ్, మండల అధ్యక్షులు అక్కపల్లి బాల్‌నర్సాగౌడ్ అన్నారు. శనివారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలను మభ్యపెడుతూ స్వార్ధరాజకీయాలు చేస్తున్న రఘునందన్‌రావుకు ఓటమి తప్పదన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ భూంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఎన్నికల కమీషన్ అధికారులు చొరవ తీసుకొని తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బాలు, చందు, స్వామి, స్వామితోపాటు తదితరులు ఉన్నారు.

## రుద్రేశ్వర స్వామి ఆలయంలో పసుపు కుంకు



చేర్యాల, అక్టోబర్ 21, మనం న్యూస్‌: చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో శ్రీ భవాని రుద్రేశ్వర స్వామి ఆలయంలో ఉల్లెంగల సేవా ట్రస్టు ఛైర్మన్ ఏకానందం పద్మ ఆధ్వర్యంలో చేర్యాల మండలంలోని విఓ, ఈఓ అధ్యక్ష కార్యదర్శులకు పసుపు కుంకుమ అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ తాటికొండ సదానందం, మాజీ ఎంపిటిసి వేణు, రైతు కో ఆర్డినేటర్ పుప్పాల మహేందర్, వార్డు మెంబర్ రణం ప్రశాంత్, కాలువల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న కొమ్మూరి రాకేష్



చేర్యాల, అక్టోబర్ 21, మనం న్యూస్‌: చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో దుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారిని కొమ్మూరి రాజేష్‌రెడ్డి దర్శించుకొని పూజలు చేశారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు లలిత త్రిపుర సుందరి అవతారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట కొమ్ము నర్సింగరావు, ఉడుముల భాస్కర్‌రెడ్డి, కొమ్ము రవి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలందరికీ దుర్గాదేవి ఆశీస్సులు ఉండాలి

**కో ఆప్షన్ సభ్యులు ఎం.డి. కలీమొద్దీన్**

తొగుట, అక్టోబర్ 21, మనం న్యూస్‌: తొగుట మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పబడిన దుర్గామాత అమ్మవారి వద్ద కో ఆప్షన్ సభ్యులు ఎం.డి. కలీమొద్దీన్ శనివారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఎంపిటిసి తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నామన్నారు. అన్నదానం నిర్వహించిన కలీమొద్దీన్‌ను గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి వేల్పుల స్వామి, ఉప సర్పంచ్ ప్రవీణ్‌రెడ్డి, తొగుట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగల సాయికుమార్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వెంకటేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దేవి యూత్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



కొండపాక, అక్టోబర్ 21, మనం న్యూస్‌: మండల పరిధిలోని బందారం గ్రామంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం నాడు బందారంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారు భక్తులకు లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం అన్నప్రసాద వితరణతోపాటు సాయంత్రం దుబ్బుల కొలుపు చేయగా కొలుపు పూజలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## ఆకునూరులో మంచినీటి కష్టాలు

**పండుగ పూట ప్రజలకు మంచినీటి కటకట**



చేర్యాల, అక్టోబర్ 21, మనం న్యూస్‌: చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో మంచినీటి కష్టాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పండుగ పూట మంచినీరు లేక ప్రజలు బావుల వద్దకు వెళ్లే పరిస్థితి నెలకొంది. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాక కూడా ఇదేం కష్టం.... అంటూ ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు, సర్పంచ్ పట్టించుకోకపోవడంతో పండుగ ఎలా జరుపుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండుగ పూట తమ నీటి కష్టాలు తీర్చేదెవరని, ఇప్పుడే ఆదుకోని నాయకులు తర్వాత ఎలా ఆదుకుంటారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి మంచినీటి కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

# నేడు సద్దుల బతుకమ్మ

## గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి

కొండపాక, అక్టోబర్ 21, మనం న్యూస్‌: తెలంగాణలో ఆడపడుచుల పండుగ చిన్నా పెద్ద అందరూ కలిసి జరుపుకునే ప్రత్యేకమైన సద్దుల బతుకమ్మ పండుగ మండల వ్యాప్తంగా నేడు నిర్వహించనున్నారు. మండలంలోని కొండపాక, దమ్మక్కపల్లి మినహా ఉమ్మడి కొండపాక మండలంలో సద్దుల బతుకమ్మను నిర్వహించనున్నారు. అనాది కాలంగా వస్తున్న పూవుల పండుగను బతుకమ్మ పండుగగా చిన్నా పెద్దలు కలిసి అత్యంత సంతోషాల మధ్య నిర్వహిస్తారు. ఈ పండుగ సందర్భంగా ఆడపడుచులను ఇంటికి ఆహ్వానించి కానుకలతో సత్కరించి బతుకమ్మ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వందల సంవత్సరాల నుండి కొనసాగుతుంది. అట్టి పండుగను ఆదివారం మండల వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. వివిధ గ్రామాలలో గ్రామ పంచాయతీ సిబ్బంది చెరువుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతోపాటు అన్ని



రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు.





## హరీష్‌రావు @ 1, 50, 000



చిన్నకోడూరు, అక్టోబర్ 21, మనం న్యూస్‌: రాబోయే ఎన్నికలలో హరీష్‌రావుకు 1, 50, 000 మెజార్టీ అందిస్తామని ఓబులాపూర్ గ్రామ అంబేద్కర్ మాదిగ యువజన సంఘం సభ్యులు అన్నారు. గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని తొమ్మిది సంవత్సరాలలో చేసి నిరూపించిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. గంపగుత్తగా మా ఓట్లన్నీ హరీష్‌రావుకే వేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేసి తీర్మాన కాపీని ఎంపిపి మాణిక్యరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగాపూర్ సొసైటీ ఛైర్మన్ కనకరాజు, ఏఎంసి వైస్ ఛైర్మన్ కుంటయ్య, సర్పంచ్ ఐలయ్య, సీనియర్ నాయకులు కొండం రవిందర్‌రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ము ధూళిమయంగా మారిన చేర్యాల



చేర్యాల, అక్టోబర్ 21, మనం న్యూస్‌: చేర్యాల పట్టణంలోని రోడ్ల వెంట వాహనాలు వెళ్తుంటే దుమ్ము ధూళితో పట్టణం నిండిపోతుంది. నిత్యం వాహనాల రద్దీ అధికంగా ఉండడంతో వాహనాల రాకపోకలతో వెలువడుతున్న దుమ్ము ధూళికి ప్రజలు నడవలేని పరిస్థితి నెలకొంది. చేర్యాల రోడ్డు విస్తరణ పనులలో భాగంగా జేసిబిలతో రోడ్లకు ఇరు వైపులా మురికి కాలువలు తీసి వదిలివేయడంతో ప్రజలు నడవలేని పరిస్థితి, వాహనదారుల కళ్లలోకి దుమ్ము ధూళి చేరి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు విస్తరణ కాంట్రాక్టర్ పట్టింపులేని విధంగా వ్యవహరించడంతో దుమ్ము ధూళి లేచి ప్రజలు రోడ్ల వెంట నడవలేని దుస్థితి నెలకొంది. సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డుపై వాటర్ ట్యాంకర్ల ద్వారా నీళ్లు పట్టకపోవడంతో దుమ్ము లేచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పోలీస్ అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలి



చేర్యాల, అక్టోబర్ 21, మనం న్యూస్‌: పోలీస్ అమరవీరుల త్యాగం మరువలేనిదని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని చేర్యాల సిఐ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ భాస్కర్‌రెడ్డిలు అన్నారు. చేర్యాల పట్టణంలో అక్టోబర్ 21 పోలీస్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ అమరవీరుల స్మారకార్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం చేర్యాల ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రామ్మోహన్, నాగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జగదేవ్‌పూర్‌లో అన్నదాన కార్యక్రమం



జగదేవ్‌పూర్, అక్టోబర్ 21, మనం న్యూస్‌: జగదేవ్‌పూర్ మండల కేంద్రం బస్టాండ్ వద్ద శివాజీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత మండపం వద్ద శనివారం ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి మండల నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం బిఆ



ర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిప బాలేశం గైడ్, జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నాగరాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో ఘనంగా చండీ హోమం



గజ్వేల్, అక్టోబర్ 21, మనం న్యూస్‌: గజ్వేల్ పట్టణంలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో దుర్గామాత శరన్నవరాత్రి వేడుకలు అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఆలయ పూజారి నిరంజన్ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు, చండీ హోమం నిర్వహించారు. చండీ హోమంలో లయన్స్ క్లబ్ ఆఫ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ దంపతులు నంగునూరు సత్యనారాయణ దంపతులు, ఎర్రం ప్రకాష్ దంపతులు, దూబకుంట ప్రభాకర్ దంపతులు పాల్గొని చండీ హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా బాగుండాలని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయం గత మూడు దశాబ్ధాలకు పైగా భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతుందని, గజ్వేల్ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం కాశీలోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం అంత మహిమాన్విత దేవాలయం అని శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు అన్నదానం నిర్వహిస్తూ అందరినీ ఆకట్టుకుంటున్న దేవాలయాన్ని ప్రతి ఒక్కరు దర్శించి తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జగ్గయ్యగారి శ్రీనివాస్, దోమకొండ సురేందర్, అత్తెల్లి కిషన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

### మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



గజ్వేల్, అక్టోబర్ 21, మనం న్యూస్ః సబ్బండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, ఎన్నికల హామీలు నెరవేర్చని పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, వారికి ప్రజలను ఓటు అడిగే హక్కు కోల్పోయారన్నారు. గజ్వేల్‌లో నిరుపేదలకు 5 వేల ఇండ్లు కట్టిస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయారని, సీఎం కేసీఆర్ గజ్వేల్ మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, స్థానికంగా అందుబాటులో ఉంటున్న తనను ఆశీర్వదించాలని, 24 గంటలు ప్రజలకు సేవలో అంకితమైన నేను మీ అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమన్నారు.

### దుర్గామాతను దర్శించుకున్న మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి



గజ్వేల్, అక్టోబర్ 21, మనం న్యూస్ః గజ్వేల్ పట్టణంలోని అంగడి పేట్ హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాన్ని శనివారం మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి వేడుకలను వాడవాడలా ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారని, అంగడిపేట్ హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత మండప నిర్వాహకులను అభినందించారు. జగన్మాత ఆశీర్వాదం అనుగ్రహం అందరిపై ఉండాలని అన్నదానం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులను అభినందించి సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట కౌన్సిలర్ కూరాకుల శ్రీను, ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరాకుల సాయి, నాయకులు శివ సాగర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



జగదేవ్‌పూర్, అక్టోబర్ 21, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల పరిధిలోని మునిగడప గ్రామానికి చెందిన కాసాని పాపన్న (50) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ గ్రామశాఖ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం బిఆర్ఎస్ తరుపున అందించారు. పరామర్శించిన వారిలో ఏఎంసి డైరెక్టర్ బాలకిషన్, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు సుధాకర్, ఐలయ్య, శ్రీశైలం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# అండగా ఉండేదెవరు..?

# అస్సలు పట్టించుకోనిదెవరు?

### టిఎస్ఎంఎస్ఐడిసి ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

సంగారెడ్డి, అక్టోబర్ 21, మనం న్యూస్ః ఎమ్మెల్యేగా గెలిచి ఐదేళ్లు గడుస్తున్నా ఐదుసార్లు కూడా సంగారెడ్డికి రాని ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాత్రమే అని, ప్రజలకు అండగా ఉండేదెవరు...? అస్సలు పట్టించుకోనిదెవరు అనే విషయాన్ని ప్రజలు గ్రహించాలని టిఎస్ఎంఎస్ఐడిసి ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం సంగారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిఎస్ఎంఎస్ఐడిసి ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్, టిఎన్‌జిఓస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఒక అభ్యర్థిగా భావించి గెలుపు కోసం పని చేయాలని, బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్న వ్యక్తులకు ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. ఐదు సంవత్సరాల నుండి ప్రజలకు కనిపించకుండా చిల్లర వాగ్దానాలు చేస్తూ ఏ ఒక్కటి నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన వ్యక్తి జగ్గారెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా ఓడిన ఐదు సంవత్సరాలు అందుబాటులో ఉంటూ సేవ చేసినా, మీరు అవకాశం ఇస్తే మరిన్ని సేవలందించడానికి సిద్ధంగా ఉన్నానని, నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అండగా ఉండేదెవరు...? అస్సలు పట్టించుకోనిదెవరో గుర్తించాలని, సంగారెడ్డికి రాని ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారంటే అది జగ్గారెడ్డి అన్నారు. గెలిచిన ఐదేళ్లలో ఐదుసార్లు కూడా సంగారెడ్డికి రాని ఎమ్మెల్యే కేవలం జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డి డిపాజిట్ గల్లంతు కావడం ఖాయమన్నారు. ఓట్లు అడిగే అర్హత జగ్గారెడ్డికి లేదన్నారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు సంగారెడ్డి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చింతా ప్రభాకర్ లాంటి నాయకుడు దొరకడం మీ అదృష్టం అని,



ఇలాంటి నాయకులు ఎమ్మెల్యేగా గెలిస్తే ప్రతి పట్టణ అభివృద్ధి చెందుతుంది. టిఎన్‌జిఓస్ మాజీ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ మాట్లాడుతూ నేను కూడా ఎమ్మెల్యే టికెట్ కోసం శత విధాలుగా ప్రయత్నం చేసిన సీఎం కేసీఆర్ మాత్రం చింతా ప్రభాకర్‌కే కేటాయించారని, ఓడినా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. ఏ సర్వేలు చూసినా చింత ప్రభాకర్ గెలుస్తారని చెప్పారని, గెలిచే అభ్యర్థికి ఇస్తే సీటు పెరుగుతుందని అధిష్టానం తెలిపిందని, ముదిరాజ్‌లు పార్టీకి దూరం కాలేదన్నారు. ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పిస్తూ చట్ట సభల్లో అవకాశం కల్పిస్తుందన్నారు. విభేదాలు పక్కన పెట్టి చింతా ప్రభాకర్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

# విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడం బిఎస్పీతోనే సాధ్యం

### -నిరుద్యోగులు ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

### -బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్



జగదేవ్‌పూర్, అక్టోబర్ 21, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో శనివారం బిఎస్పీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును ఏనుగు గుర్తుకు వేసి బిఎస్పీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులు మోసపోతున్నారని, వేరే ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో నిరుద్యోగ యువతకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. అంతేకాకుండా నోటిఫికేషన్‌లు వేసి నిరుద్యోగ యువకులకు నిరుత్సాహపరిచి నోటిఫికేషన్‌లు వాయిదా వేస్తూ నిరుద్యోగ యువకులతో, వారి జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఓటరు నికాస్సైన నాయకున్ని ఎన్నుకొని తమ పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. చదివిన వ్యక్తి విద్యార్థుల బాధలను తెలుసుకున్న వ్యక్తి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాత్రమే అన్నారు. ప్రతి ఒక్కరు ఏనుగు గుర్తుకు ఓటేసి ప్రవీణ్‌కుమార్‌ను ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గూడూరు కరుణాకర్ , మండల అధ్యక్షులు అశోక్ , నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ లక్షపై చిలుకు మెజార్టీతో విజయం సాధించాలి

### కొండపోచమ్మకు డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి పూజలు

గజ్వేల్, అక్టోబర్ 21, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ వచ్చే ఎన్నికల్లో గజ్వేల్ ఎమ్మెల్యేగా లక్ష పై చిలుకు మెజార్టీతో విజయం సాధించాలని కొండపోచమ్మ ఆలయంలో డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమ్మవారి అనుగ్రహంతో లక్షకు పైగా మెజార్టీ సాధించాలని, కేసీఆర్ చేసిన అభివృద్ధికి ప్రజలు తప్పకుండా లక్షపైగా మెజార్టీతో గెలిపిస్తారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా గజ్వేల్ అభివృద్ధిలో ముందు వరుసలో నిలిచిందన్నారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ఇతర ప్రాంతాల వారు మెచ్చుకుంటున్నారని, గజ్వేల్‌ను అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిపారన్నారు. బీజేపి, కాంగ్రెస్ పార్టీల గత పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల ఆత్మ కమిటీ ఛైర్మన్ రంగారెడ్డి, బహిలంపూర్ ఎంపిటిసి దుంబాల లింగారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు , యూత్ సభ్యులు రాజారాం, రంగారెడ్డి, శ్రీకాంత్, మదన్ గౌడ్ పాల్గొన్నారు.



## పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

### -ఎస్పీ రూపేష్



సంగారెడ్డి, అక్టోబర్ 21, మనం న్యూస్: సాధారణ ఎన్నికల నేపథ్యం లో పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రూపేష్ అన్నారు. సంగారెడ్డి ఎస్పీ కార్యాలయంలో శనివారం సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కానిస్టేబుల్ నుండి పోలీస్ అధికారుల వరకు వాళ్ల పరిధిలో ఎన్ని పోలింగ్ బూత్‌లు ఉన్నాయి, ఎన్ని రూట్‌లు ఉన్నాయో పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అల్లర్లు సృష్టించే వారిని, పాత నేరస్తులను బైండోవర్ చేయాలని సూచించారు.

## కొల్కూరు గ్రామ శివారులో ట్రాక్టర్ బోల్తా ముగ్గురు వ్యక్తుల మృతి



సదాశివపేట, అక్టోబర్ 21, మనం న్యూస్: ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడిన ఘటనలో ముగ్గురు దుర్మరణం చెందారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం కొల్కూరు గ్రామానికి చెందిన విట్టల్ రామన్న (45), మంగలి గోపాల్ (40), మల్లేశం (28) మధ్యాహ్నం కొల్కూరు నుండి నిజాంపూర్ గ్రామానికి ట్రాక్టర్‌పై వెళ్తున్నారు. ఈ క్రమంలో సింగూరు ఎడమ కాలువ వద్దకు వచ్చేసరికి ట్రాక్టర్ అదుపు తప్పి కాలువలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు.

## ముదిరాజ్ జిల్లా జేఏసి కమిటీ ఎన్నిక



సిద్దిపేట, అక్టోబర్ 21, మనం న్యూస్ ప్రతినిధి: ముదిరాజ్‌లందరూ ఐక్యంగా ఉండి ముదిరాజ్‌లకు జరుగుతున్న అన్యాయాలపై ఎప్పటి కప్పుడు స్పందించాలని ముదిరాజ్ పట్టణ అధ్యక్షులు మిద్దె రవి అన్నా రు. శనివారం సిద్దిపేట ముదిరాజ్ ముఖ్య నాయకుల సమావేశంలో సిద్దిపేట జిల్లా జేఏసి కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ఛైర్మన్‌గా గుం టుక శ్రీనివాస్, వైస్ ఛైర్మన్‌గా మధు, ఆంజనేయులు, శ్రీనివాస్, పోచ య్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, లక్ష్మణ్, రమేష్, చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శులుగా గణపతి, కృష్ణ, బాబు, రాజు, బాల్‌చంద్రం, సోషల్ మీడియా కన్వీనర్‌గా సుతారి రాజు, ప్రచార కార్యదర్శిగా నరేష్, శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్, మండల అధ్యక్షులు పిల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి

సిద్దిపేట, అక్టోబర్ 21, మనం న్యూస్ ప్రతినిధి: పోలీసులు ప్రాణాలకు తెగించి ఎన్నో త్యాగాలు చేస్తూ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన పాటిల్ అన్నారు. శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో సిపి శ్వేత ఆధ్వర్యంలో ఫ్లాగ్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ హాజరై పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సిపి, జిల్లా కలెక్టర్, అడిషనల్ డిసిపిలు అందె శ్రీనివాస్‌రావు, ఎస్. మల్లారెడ్డి, రాంచందర్‌రావు, సుభాష్‌చంద్రబోస్, ఏసిపిలు సురేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, రవిందర్ రాజు, ప్రసన్నకుమార్ అమరుల పోలీస్ కుటుంబ సభ్యులతో కలిసి అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు వేసి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.







## సీజ్ చేసిన డబ్బులకు ఆధారాలు చూపించి తిరిగి పొందాలి

### జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ శరత్



సంగారెడ్డి, అక్టోబర్ 21, మనం న్యూస్: తనిఖీల్లో భాగంగా సీజ్ చేసిన డబ్బులకు సంబంధించి జిల్లా గ్రీవెన్స్ కమిటీలో ఆధారాలు చూపించి తిరిగి పొందాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శరత్ అన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి జిల్లాలో 70 మంది నుండి రూ. 2.05 కోట్లు సీజ్ చేసినట్లు కలెక్టర్ శరత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో సరైన ఆధారాలు సమర్పించిన 45 మందికి రూ. 1.23 కోట్లు తిరిగి ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు సీజ్ చేసిన నగదు విడుదలకు జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ కమిటీకి ఆధారాలు సమర్పించి తిరిగి పొందవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 91001 15691 లేదా 92814 87272, 77999 34135 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## ఎస్‌సిఏ అభివృద్ధికి కృషి చేయాలి



సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 21, మనం న్యూస్: సిద్దిపేట క్రికెట్ అభివృద్ధికి కృషి చేయాలని హెచ్‌సిఏ అధ్యక్షులు జగన్‌మోహన్‌రావును సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్ కోరారు. శనివారం హైదరాబాద్‌లో క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులుగా జగ న్‌మోహన్‌రావు ఎన్నికైనందుకు హర్షం వ్యక్తం చేస్తూ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు కృషితో సిద్దిపేట స్టేడియం ఎంతో అభివృద్ధి చెందిందని, హెచ్‌సిఏ ఆధ్వర్యంలో సిద్దిపేట నుండి క్రీడాకారులు రంజీ, భారత జట్టులో చోటు దక్కేలా ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి న్యాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జమ్మూఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఊర చెరువు వద్ద బతుకమ్మ ఏర్పాట్లు పూర్తి

### -పనులు పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి

గజ్వేల్, అక్టోబర్ 21, మనం న్యూస్: గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ఊర చెరువు వద్ద బతుకమ్మ ఏర్పాట్లను శనివారం మున్సిపల్ ఛైర్మన్ ఎన్.సి. రాజమౌళి పరిశీలించారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున వస్తారని, అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి మున్సిపల్ ఛైర్మన్ ఆదేశించారు. ఆయన వెంట కౌన్సిలర్‌లు తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్ , పంబాల అర్చన శివకుమార్, నాచారం డైరెక్టర్ నరేష్, వార్డు సభ్యులు తుమ్మ శ్రీను, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఫసల్వాడి గ్రామంలో బతుకమ్మ పండుగ వేడుకలు

సంగారెడ్డి, అక్టోబర్ 21, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ముద్దు బిడ్డల ఆడపడుచుల అతి ముఖ్యమైన బతుకమ్మ పండుగ సందర్భంగా సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాడి గ్రామంలో పట్నం మాణిక్యం ఫౌండేషన ఆధ్వర్యంలో శనివారం ప్రతి ఇంటా గత వారం రోజులుగా తీరొక్క పూవులతో బతుకమ్మలను అలంకరించి పూజలతో ఇంటి నుండి బయల్దేరి గ్రామంలో వాడవాడలా ఆడపడుచుల సంస్కృతి సాంప్రదాయాలతో, ఆటపాటలతో గ్రామంలో చిన్నా పెద్ద తేడా లేకుండా అంతా కలిసి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. గ్రామంలోని పట్నం మాణిక్యం ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన కళాకారుల ఆటపాటలకు నృత్యాలు చేస్తూ మహిళామణులు సంతోషంగా గడుపుతూ భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పట్నం మాణిక్యం డిసిసిబి వైస్ ఛైర్మన్‌తోపాటు గ్రామ సర్పంచ్ పట్నం నిర్మలా దేవి , ఉప సర్పంచ్ పట్నం రవితేజ, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.







## అమ్మవార్లను దర్శించుకున్న మున్సిపల్ ఛైర్మన్ పాండురంగారెడ్డి



అమీన్‌పూర్, అక్టోబర్ 21, మనం న్యూస్ః అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాలను మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాలను ప్రారంభించారు. ఆయా మండపాల నిర్వాహకులు ఛైర్మన్ పాండు రంగారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ తుమ్మల పాండురం గారెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ దసరా పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు. ఇప్పటికే ఆయా చెరువుల వద్ద బతుకమ్మ ఘాట్‌లను సిద్ధం చేసినట్లు తెలిపారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ నరసింహగౌడ్, వార్డు కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ఘనమైన పూజలు

### శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

మిరుదొడ్డి, అక్టోబర్ 21, మనం న్యూస్ః అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో శ్రీరామ్ యూత్ పదవ వార్షికోత్సవం సందర్భంగా దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం అమ్మవారికి మహిళలు భారీ సంఖ్యలో హాజరై కుంకుమార్చన, హోమం నిర్వహించారు. అదేవిధంగా సాయం త్రం సమయంలో పెద్ద ఎత్తున గ్రామస్తులకు అన్నదానం కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అమ్మవారిని నెలకొల్పి గ్రామస్తులు సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహిస్తున్న యూత్ నిర్వాహకులను గ్రామస్తులు అభినందించారు.



